సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 21 జనవరి 2024 : పేజీలు 10

# చంద్రబాబు రాకతో పార్టీలో పెరిగిన జోష్



- వచ్చే ఎన్నికల్లో ఇదే ఉత్సాహం కనబరచాలి
- బహిరంగ సభ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు
- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి..

**కమలాపురంమేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా కదలిరా బహిరంగ సభలో పాల్గొన్న నారాచంద్రబాబు నాయుడు ప్రసంగంతో పార్టీలో ఉత్సాహం పెరిగిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జిపుత్తా నరసింహారెడ్డిఅన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసిన టిడిపి నేతలు, నాయకులు, కార్యకర్తలు, జన సైన్యం, అభిమానులు ప్రజలకు పుత్తా శనివారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన

మిగతా 2లో

# రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలి



మిగతా 2లో

- చెడునడత కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలి
- జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలని, ట్రబుల్ మాంగర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఆదేశిం చారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులోజిల్లాలోనిస్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి ఎలక్షన్‌ఓరియెంటేషన్‌ట్రైనింగ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

రూ. 67 లక్షల నిధులతో పూర్తయిన ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాజంపేట శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలో శనివారం రాజంపేట ఎంఎల్‌ఏ మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, సిద్దవటం మండల వైఎస్ఆర్‌సిపి ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డిలు రూ. 67 లక్షల నిధులతో నిర్మించిన పలు ప్రభుత్వ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

సిద్దవటం మేజర్ న్యూస్ :



మిగతా 2లో





# లోక్ అదాలత్‌తో సత్వర సేవలు

వైవీయూ న్యాయ అవగాహన సదస్సులో జిల్లా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్..




సేవా రంగాలలో లోపాలకు సత్వర న్యాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజిత న్యాయ సేవల అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన పరిపాలన భవనంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాలులో నిర్వహించారు.

**కడప మేజర్‌న్యూస్ :** వైవియు లీగల్ సెల్, నోడల్ ఆఫీసర్ డా. ఆర్.వి. జయంత్ కశ్యప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పి జి కళాశాల ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రతి పౌరుడు న్యాయం పొందే హక్కు కల్పించిందన్నారు. అందులో భాగంగా అవసరమైనప్రజలకుసత్వర న్యాయాన్ని అందించేందుకు శాశ్విత లోక్ అదాలత్ పనిచేస్తుందని ఇక్కడ లభించే తీర్పు సర్వోన్నత న్యాయస్థానం తీర్పు తోసమానమని,తీర్పువెలు వడ్డాకపై కోర్టుకు అప్పీల్ అనేది



మిగతా 2లో

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే... వైఎస్ఆర్ ఆశయ లక్ష్యం

- రాహుల్ గాంధీని ప్రధాని చేసే వరకు పోరాటం ఆగదు
- ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే వైఎస్ఆర్ ఆశయ లక్ష్యమని..ఆ లక్ష్యం నెరవేరే వరకూ పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. శనివారం మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, అహ్మదుల్లా మాజీ ఏపిసిసి అధ్యక్షుడుశైలజనాథ్‌లతో కలిసి వైఎస్ ఆర్ సమాధికి నివాళులర్పిం చారు. అనంతరంవిలేకరులతోమాట్లా డుతూ ఏపిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతనం తరం వైఎస్ఆర్‌ఆశీస్సులు పొం దేందుకు ఇడుపులపాయకు రావడం జరిగిందన్నారు. దివంగతనేత వైఎస్ ఆర్‌ఆశయలక్ష్యసాధన కోసం కాంగ్రెస్ పార్టీలోకిచేరడమైందన్నారు. దివంగత వైఎస్ఆర్‌కు

మిగతా 2లో

## లోక్ అదాలత్‌తో సత్వర సేవలు



ఉండవని స్పష్టం చేశారు. రూ. కోటి విలువ గల వివాదాలు ఇక్కడ ప్రజాప్రయోజిత సేవ రంగాలకు సంబంధించి రవాణా, సమాచార, విద్యుత్, నీటి సరఫరా, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ప్రజా సేవలు, ప్రజారోగ్యం, బీమా సౌకర్యాలు, విద్యాసంస్థలు, స్థిరాస్తి వ్యాపారం, ఉపాధి హామీ, బ్యాంకుల సేవా లోపాలు ఎదురైనప్పుడు పర్మనెంట్ లోకాదాలత్ సత్వర సేవలు పొందవచ్చు అన్నారు. 90 రోజుల్లో పై వెలువడి బాధితులకు స్వాంతనకలిగిస్తామనిగతంలోవెలువడినతీర్పులను ఉదహరిస్తూ అవగాహన కల్పించారు. హిందూ వారసత్వ చట్టం- 1956 ద్వారా కూతుర్లకు కూడా ఆస్తి హక్కు ఉందని వివరించారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అన్నారు. సమస్య ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా న్యాయస్థానాలను ఆశ్రయించాలంటే చట్టాల పట్ల అవగాహన పొందాలన్నారు. ఇలాంటి వేదికలు దోహదపడతాయన్నారు. నిరంతర , మొబైల్, రోజువారీ,జాతీయ , మెగా శాశ్వత లోక్ అదాలత్‌ల ద్వారా బాధిత ప్రజలకు సేవలు అందుతున్నాయి అన్నారు. అనంతరం న్యాయపరమైన సందేహాలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా న్యాయపరంగా సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైవీయూ కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణ సమన్వయ బాధ్యతను వైవియూ కు అప్పగించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ లీగల్ సెల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ వి జయంత్ కశ్యప్, లోక్ అదాలత్ కార్యాలయ సహాయకులు సయ్యద్ సాహేబ్,వైవీయూ అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

## రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలి

ప్రారంభించి వారికి దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేఅంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఎప్పటికప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు తెలియచేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్‌లుకెఅశోక్‌రెడ్డి, జి.రాజు, జిల్లాలోని ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు..

## 27న రా కదలి..రా కార్యక్రమం...



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ఈ నెల 24న పీలేరులో చేపట్టనున్న రా కదిలి.. రా కార్యక్రమం వాయిదా పడినట్లు తంబళ్లపల్లి టిడిపి నేత దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తదుపరి రా కదలి..రా కార్యక్రమం ఈనెల 27వ తేదీ నా పీలేరులోఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియ జేశారు. ఈ నెల 27 వ తేదీ టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే కార్యక్రమాన్ని తంబళ్ళపల్లి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు,టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు,అందరూ కలసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు మండల సమన్వయ సమావేశం

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపాల్యం కోట చౌడేశ్వరి ఆలయంలో వద్ద ఉదయం 9 గంటలకు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమన్వయ సమావేశం జరుగుతుందని, కార్యక్రమానికి మండల ఎంపీపీ, జడ్పిటిసి , వైస్ ఎంపిపి, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ , ప్రత్యేక అహ్వానితులు -కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు , సింగిల్ విండో చైర్మన్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ , మండల వైసీపీ కన్వీనర్ , జెసిఎస్ కన్వీనర్ , వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి , వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్‌డైరెక్టర్లు,పిఎంఈజిపిమెంబెర్‌ఆర్.బి.కెచైర్మన్,సోషల్‌మీడియా కన్వీనర్లుకోకన్వీనర్లు,ఉపసర్పంచులు,వార్డ్‌మెంబర్లు,గృహసారథులు,సచివాల య సిబ్బంది,సచివాలయకన్వీనర్లు,వాలంటీర్లు,అభిమానులు,కార్యకర్తలు ,ప్రజలుహాజరుకావాలనిఎంపీపీసాయిలీలఉమా మహేష్ విలేకరులకు తెలిపారు.

## తెలుగుదేశం బీసీల పుట్టినిల్లు - జయహో బీసీ కార్యక్రమంలో బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు అని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాలచంగల్ రాయుడు అన్నారు. తెలుగదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శనివారం నాడు రాజంపేట నియోజకవర్గంలో నందలూరు లోని బిసి నాయకులతో ప్రవీణ్ బ్రిక్స్ ఫ్యాక్టరీ నందు మరియు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్‌లోజయహెూ బీసీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ నాయకులు, ప్రజలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్యాల మాట్లాడుతూ బీసీ ప్రజలు శ్రమజీవులని, చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణచివేయబడ్డారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్పూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచినేటిచంద్రబాబువరకుగత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారేజీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా “బీసీలకు రక్షణ చట్టం” తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అన్ని విధాలుగా అణచివేతకు గురి చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గత 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బీసీ నాయకులు హత్య చేయబడ్డారని, 2540 మంది దాడులకు గురయ్యారని, 26,000 మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలకుకూల్చివేతకుపాల్పడ్డారని ఆరోపించారు. నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, కుల వృత్తులు వారికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, చంద్రన్న పెళ్లి కానుక, తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్,చంద్రన్నబీమా వంటి పథకాలను అంద జేసి బీసీలకు వెన్నుదన్నుగా తెలుగుదేశంపార్టీనిలిచిందని తెలిపారు. మత్స్యకార, చేనేత, బోయ-వాల్మీకి, నాయి బ్రాహ్మణ, రజక, గీత కులాలు, కురుబ, యాదవ వంటి కులవృత్తుల వారికి అనేక పతకాలు ద్వారా చేయూతనందించడం జరిగిందని వివరించారు. జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయకుండా వారిపై దాడులకు పాల్పడి ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు పాల్పడ్డారని, రానున్న ఎన్నికలలో బీసీలు ఐక్యమై వైసీపీని బంగాళా ఖాతంలో కలిపి బీసీల ప్రగతికి తెలుగుదేశంపార్టీకిపట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు యాదవ్, తాటి సుబ్బరాయుడు, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు పిల్లింగారి సురేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి అలగాని రెడ్డప్ప, కురబ రజిక బెస్త సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీనర్లు జనార్దన్ గౌడ్, జ్ఞానమూర్తి, బొంబాయి దుర్గాప్రసాద్, పాలఏకిలి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు ఇంకా ఆయన మండలాల్లోని బిసి నాయకులు, కార్యకర్తలు,పదాధికారులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి అంగన్వాడి కార్మికుల నిరవధిక సమ్మె 40 వ రోజుకు చేరుకుంది. లక్కిరెడ్డిపల్లి స్థానిక మూడు రోడ్ల కూడలిలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్ధగాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగన్వాడీలు మానవహారం చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ 40 రోజులైనా అంగన్వాడీ కార్మికుల్ని రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై నిలబెట్టి అంగన్వాడి కార్మికులతో చెలగాటంఆడుతుందనిదుయ్యబట్టారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్ధగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికులు న్యాయబద్ధమైన కోరికలు అడుగుతుంటే వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం కనికరం లేకుండా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆరుసార్లు చర్చల పేరుతో కాలయాపన చేశారని జీతాలు పెంచమని అడిగితే జూలైలో పెంచుతామని దాటవేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ సెక్టార్లీడర్లు లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే... వైఎస్ఆర్ ఆశయ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ అన్న..కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలన్న ప్రాణంతో సమానమన్నారు. ఆ సిద్ధాంతాల కోసం ఎంతదూరమైన వెళ్లే వారన్నారు. దేశంలో సెక్యులరిజం, ఫ్యుడలిజం అనే పదాలకు అర్థమే లేకుండా పోయిందన్నారు. అలాగే రాజ్యాంగానికి గౌరవమే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్ని నిలబడాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, దేశానికి మంచి జరగాలని, వైఎస్ఆర్ ఆశయాలు సిద్ధించాలని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఆ సిద్ధాంతాలు నేరవేర్చడం కోసం ఆఖరి వరకు నిలబడతానన్నారు. అలాగే వైఎస్ఆర్ కోరుకున్న విధంగా రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే..తనతో పాటు కాంగ్రెస్ నేతలు పోరాటం చేస్తామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, పులివెందుల ఇంఛార్జి శ్రీనివాసులురెడ్డి, ఇతర సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు రాకతో పార్టీలో పెరిగిన జోష్

అరాచకాలు వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ఆరు సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రయోజనాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఇదే ఉత్సాహంతో ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి బాగా పని చేయాలని కమలాపురం అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తామన్నారు. ప్రస్తుతం వైసిపి పార్టీ వైఫల్యాలు అరాచకాల వల్ల తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. దానికి అనుగుణంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, జన సైన్యం ముందుకు వెళ్లాలన్నారు. పార్టీలో ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా తాను అండగా నిలబడతానన్నారు. కమలాపురం అసెంబ్లీ స్థానంలో భారీ మెజార్టీతో గెలుపొంది చంద్రబాబు నాయుడుకు కానుకగా అందించాలన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో చంద్రబాబు నాయుడుని కూర్చోబెట్టేందుకు అందరి సహకారం అవసరం అన్నారు, బహిరంగ సభలో భారీగా పాల్గొన్న జన ప్రభంజనాన్ని చూస్తే కమలాపురం నియోజకవర్గంలో గెలుపు తథ్యం అని తెలిపారు,

## సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కార్యాలయం, వాటర్ ప్లాంట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మండల కన్వినర్ సింగం నీలకంఠా రెడ్డి, పెద్దపల్లి సర్పంచ్ తుర్రా చిన్నక్క, మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దీపం లక్ష్మీదేవి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రాజేశ్వరి రెడ్డి, మాజీ సర్పంచ్ కేవిసుబ్బయ్య,ఉపసర్పంచ్‌ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, వైయస్సార్సీపి నాయకులు తుర్రాప్రతాప్,వావిళ్లశ్రీనివాసులురెడ్డి,నిమ్మకాయలప్రసాద్‌రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వినర్ రాజశేఖర్ రెడ్డి, జ్యోతి లక్ష్మీరెడ్డి, ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలో కూడా బీసీలకు రాజ్యాధికారం దక్కడం లేదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దేశంలో 70 కోట్ల మంది బీసీలు ఉన్నా ఏ రాష్ట్రంలో కూడా బీసీలకు రాజ్యాధికారం దక్కడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగళరావు తెలిపారు. బీసీల రాజ్యాధికారం కోసం మరోస్వాతంత్య పోరాట రథయాత్ర పట్టణానికి చేరుకున్న సందర్భంగా స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 140 బీసీ కులాలు ఉన్న చట్ట సభలకు వెళ్లిన వారు ఒకరిద్దరే బీసీ నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. కీలక పదవు లన్నీ నాలుగైదు కులాల వారే అనుభ విస్తున్నారని, ఇతర కులాలకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేద న్నారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తు న్నారే తప్ప దేశంలో సామాజిక న్యాయం ఎక్కడా అమలు కాలేదన్నారు. ఎవ్వరూ అడగక పోయినా బీజేపీ ప్రభుత్వం ఈ బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. బీసీలకు కూడాఅట్రాసిటీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలిపి గెలుపించు కోవాలని కోరారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదులేస్తున్నారని, వారి సంక్షేమానికి ఏరోజు కృషిచేయడం లేదన్నారు. బీసీ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బీసీలు విద్యలేకఅభివృద్ధిసాధించలేక పోతున్నారని ఇప్పటికి జీవణోపాధికికులవృత్తులపైనేఆధార పడి జీవిస్తున్నా రన్నారు. స్వాతంత్ర్య వచ్చి ఇన్నేళ్లు అయినా బీసీలు అభివృద్ధికి నోచుకో కపోవడం బాధాకరమన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నా సరళాదేవి మాట్లాడుతూ ఇప్పటికీ బీసీలకు చట్టసభల్లోపరైనప్రాతినిధ్యం లేదన్నారు.ప్రొద్దుటూరులో 65శాతం పైగా బీసీ ఓటర్లు ఉన్నా బీసీల ప్రాతినిధ్యం లేకపో వడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొగట వీర సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షుడు బండారు సూర్యనారాయణమాట్లాడుతూ జన గణనలో కులాగ ణన చేపట్టేలా కేంద్రాన్ని కోరాలని సూచించారు. ముందుగామహాత్మాజ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ అందరికి భోజన ఏర్పాటు చేశారు. సమాఖ్య స్టేట్ సెక్రటరీ జనరల్ వెంకట రమణ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గురుమూర్తియాదవ్, రెడ్డెయ్య, కత్తి విజయకుమార్, టి, దుర్గారావు, విజయవాడ టౌన్ వైస్ ప్రసిడెంట్ లక్ష్మణరావు, రాష్ట్ర ప్రచార అధ్యక్షులు చింతల కృష్ణ, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలుసుబాన్ భీ, వైస్ ప్రసిడెంట్లక్ష్మీవేవి,జింకారాజశేఖర్, గీత, ప్రభుకుమార్, జింకా జయప్రకాష్, సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు రామాలయాల్లో పట్టు వస్త్రాల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు శనివారం బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ప్రొద్దుటూరు పట్టణంలోని పలు రామాలయాలను సందర్శించి అయోధ్య నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను జెండాలను సమర్పించారు. పట్టు వస్త్రాలను 22వ తేదీన స్వామి వారు, సీతమ్మవారు, లక్ష్మణ వారు, హనుమంతులకు అలంకరించాలని పూజారులనుకోరారు. అయోధ్యనుంచివచ్చినపట్టువస్త్రాలను చూసి పూజారులు సంభ్రమాచార్యలతో ఆరోజు ఆలయాలలో భారీ ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అలాగే అన్నదానం కూడా చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు వద్ది సుబ్బయ్య,శరత్‌బాబు,పురుషోత్తం, యులసాల రామచంద్రుడు పాల్గొన్నారు.

# జనవరి 22న పాఠశాలలకు సెలవు ప్రకటించాలని బిజేపి నాయకుల వినతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జనవరి 22వ తేదీ సోమవారాన్ని సెలవు ప్రకటించాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావ్ కోరారు. శుక్రవారం వారు బిజెపి నాయకులతో కలిసి ఈ విషయమై తహ సీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంకధార నరేంద్ర రావు మాట్లా డుతూ జనవరి 22వ తేదీన సోమవారం ఉదయం 12 గంటలకు అయోధ్యలోని బాల రాముని విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో భారత దేశంలోని ప్రజలందరూ పాల్గొనాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వము జనవరి 22వ తేదీన మధ్యాహ్నం వరకు సెలవు ప్రకటించినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సెలవు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షులు నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు భోగశివ కళ్యాణి, బిజెపి మహిళా మోర్చ్ టౌన్ ప్రెసిడెంట్ కుమారి, ప్రధాన కార్యదర్శి చలపతి రావు, పరమేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నరసింహ ప్రకాష్, ఎస్సీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ రాగల రమణయ్య, ఎస్టీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ జమ్మయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవితేజ కార్యదర్శి శ్రీ శ్రీ నరసింహ శరత్ బాబు వెంకట సుబ్బయ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్.తులసిరెడ్డిని కలిసిన బుక్యా రాజశేఖర్‌నాయక్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ పార్టీ మీడియా కో -ఆర్డినేటర్ ఎన్.తులసి రెడ్డిని మదనపల్లె పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్ శనివారం కడప పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుక్యా రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇడుపులపాయకు వస్తున్న నేపథ్యంలో ఆమెకు స్వాగతం పలికేందుకు వెళ్లిన సందర్భంలోతులసిరెడ్డిని కలుసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతరాజకీయపరిణామాలపై కాసేపు చర్చించడం జరిగిందన్నారు. త్వరలో ఏపీలో జరుగబోవు ఎన్నికలకు సమాయత్తం కావాలని,మదనపల్లి నియోజక వర్గంలో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అల్లా బకాష్,సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ఇతర నాయకులతో కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా అడుగులు వేయాలన్నారు. తులసి రెడ్డి సూచనలు,సలహాలు తనకు ఎంతో దోహదపడుతాయని ఆయన వెల్లడించారు.

# టిడిపిలో తారా స్థాయికి చేరిన విభేదాలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరుకూరి రవి స్వగృహంలో ఐదు మండలాల టీడీపీ అసమ్మతి నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బద్వేల్ నియోజకవర్గం 2019 సం లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ ఓబులాపురం రాజ శేఖర్, కాశి నాయన మండల టిడిపి నాయకులు వెంకటరెడ్డి, కలసపాడు మండల టిడిపి నాయకులు బాలిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరం శిరీష, ముని రెడ్డి తదితరులు మాట్లాడుతూ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం టిడిపి యువ నాయకులు నితీష్ రెడ్డి తన స్థాయినిమరిచిభౌతికదాడులకు దిగడం ఎంతవరకు సమంజసం అన్నారు. శుక్రవారం కమలాపురం లో జరిగిన రా.. కదలిరా కార్యక్ర మంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ను కలిసేందుకు వెళ్లిన టీడీపీ యువ నాయకుడు చెరుకూరి రవి పై రితీష్ రెడ్డి ప్రత్య క్షంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రితేష్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తల పైన దాడి చేయ డం సరైన పద్ధతి కాదని, నీ ప్రవర్తన మార్చు కోవాలని హెచ్చరించారు. బద్వేల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలపై ,అన్యాయాలపై నువ్వు నోరు ఎందుకు మెదపడం లేదు అని సూటిగా ప్రశ్నించారు. ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాడిన సందర్భాలు ఉన్నాయా అని అన్నారు . నీవు బద్వేల్ నియోజకవర్గంలోచేసినపాదయాత్ర వల్ల ఒరిగిందే మిటి అన్నారు, అలాగే ప్రజా సమస్యలు ఏమైనా తీర్చావాఅనిప్రశ్నించారు. బద్వేల్‌మాజీ శాసన సభ్యులువిజయమ్మ రితీష్ రెడ్డి లపై టిడిపి అసమతి నాయకులుఅసంతృప్తివ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ జెండా ఎగిరేల ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విజయానికి సహకరించాలని రితేష్ రెడ్డికి పలికారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

**తంబళ్లపల్లె ,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం జవహర్ నవోదయ ఎంపిక పరీక్షలకు 241 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ లు విలేకరులకు తెలిపారు. ఉదయం తంబళ్లపల్లెలో రెండు పరీక్ష కేంద్రాలలో జడ్పీ హైస్కూల్ సెంటర్లో 144 మంది విద్యార్థులకు గాను 124 మంది హాజరై 20 మంది గైర్హాజరయ్యారు. మోడల్ స్కూల్ హరీష్యా కేంద్రంలో 140 మంది విద్యార్థులకు గాను 117 మంది హాజరై 23 మంది గైర్హాజరయ్యారు. మొత్తం రెండు సెంటర్లలో 284 మంది విద్యార్థులకు గాను241 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా 43 మంది గైర్హాజర య్యారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నవోదయ పరీక్షల పర్యవేక్షణ పై అబ్జర్వర్లు భువనేశ్వరి దేవి, బిందు, నాగ సుబ్బరాయుడు, హేమంత్ కుమార్ లు పర్య వేక్షించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు తాగునీరు సౌకర్యంతో పాటు కోసువారిపల్లి ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. జవహర్ నవోదయ ఎంపిక పరీక్షలు ఎలాంటి అవార్డునీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు అబ్జర్వర్లు తెలిపారు.



నవోదయ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

# ఆర్థిక సహాయం



**లింగాల మేజర్ న్యూస్ :** ఇటీవల లింగాల గ్రామం లో వనంబాయి శివాలయం వద్ద దురదృష్టవశాత్తు జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా కోల్పోయి, మరొక కాలు పాక్షికంగా కోల్పోయి వికలాంగుడిగా మారిన అరుణ్ అనే విద్యార్థికి దాతలుసహాయ సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, లింగాల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, లింగాల హైస్కూల్ వ్యాయామో పాధ్యాయుడు రమేష్ రెడ్డి మిత్రులు తదితరులు కలిసి సేకరించిన 97 వేల రూపాయల మొత్తాన్ని లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ చేతులమీదుగా కడపలో చికిత్స పొందు తున్న విద్యార్థి తల్లి కాంతమ్మకు అంద జేయడం జరిగింది. అంతకుము నుపు వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘు నాథరెడ్డి,టీచర్లులక్ష్మీదేవి, ఉమామహేశ్వరి తదితరులు 12 వేలు, హెడ్మాస్టర్స్ అసోసి యేషన్ వారు 38వేలరూపాయలు, విద్యార్థి వైద్యఖర్చులకై ఇటీవల అందజేశారు. ఇప్పటికి మొత్తం దాదాపు లక్షా యాభై వేల రూపా యలు ఆర్థిక సాయం అందజేసి దివ్యాంగ విద్యార్థిని ఆదుకున్న ఉపాధ్యాయులకు,వారి కుటుంబసభ్యులు, మిత్రులకు అరుణ్ కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. దాతలుఅందజేసినప్రతి రూపాయి ఆవి ద్యార్థి వైద్యచికిత్సలకు, కృత్రిమకాలు అమర్చేందుకు ఆ విద్యార్థి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని,ఈవిద్యార్థిసంక్షేమార్థం ఆర్థిక సహాయంఅందజేసినప్రతిఒక్కరికిపేరుపేరునా హృదయ పూర్వకధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పాఠశాలఉపాధ్యాయులుపేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఆంగ్లోపాధ్యాయులు సురేష్‌రెడ్డి,లింగాల హైస్కూల్ పూర్వఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వినాయక మహిళా కోలాటం గజ పూజ మహోత్సవం

– అన్నదానం చేసిన అమ్మిరెడ్డి శివారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలోని చిన్న సింగన పల్లె గ్రామంలోని సచివాలయ ఆవరణమునందు శ్రీ వినాయక మహిళా కోలాట బృందం చిన్న సింగన పల్లెలో గజపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత 100 రోజుల నుండి కోలాటంను గురువు దుత్తలూరు సుభహాన్ ఆధ్వర్యంలో మహిళలకు కోలాటం నేర్పించారు. గ్రామంలో శ్రీ వినాయక మహిళా కోలాట బృందం వారు దాదాపు 35 మంది పిల్లలు, మహిళలకు కోలాటం నేర్పించ దం జరిగిందని, వీరికి కోలాటం లో పూర్తిస్థాయి గా నైపుణ్యం తీసుక రావడం జరిగిందని గురువు సుభహాన్ వివరించారు. శనివారం రాత్రి గజపూజ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని స్థానాల్లో ముందుండారని, కళా నైపుణ్యంలో స్త్రీలు, పురుషుల కన్నా తక్కువ ఏమి కాదని ఈ కళలకు నిదర్శమని ఆయన కొనియాడారు. కోలాటం వేసే పర్ణశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కోలాటం పండుగ వాతావరణంలానిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి గ్రామస్తులే కాకుండా మండలవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన...



**బి. కొత్తకోట, మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని అధికారులు, బీజేపీ, నాయకులు, నిర్వహించారు. శనివారం బి. కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయం ఆవరణంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల రమేష్, బిజెపి మండల అధ్యక్షులు దేరంగుల రామదాసు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మురళి, గట్టు హరీష్,విశ్వకర్మయోజన తంబళ్లపల్లి కోఆర్డినేటర్ గోపి, సహా కోఆర్డినేటర్ ముకుంద, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రకాష, జిల్లా కార్యదర్శి శోభా రాణి, మల్లం శివయ్య, రథం కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్,సకల రాము, మైనార్టీ నాయకులు సఫీ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది,బిజెపినాయకులు,కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



**కాసినాయన మేజర్ న్యూస్ :** కడప జిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని సావిశెట్టి పల్లె గ్రామం శ్రీ సీతారామ కోలాట బృందం వారు శ్రీరాముల వారి అయోధ్య మందిరం ప్రతిష్ట సందర్భంగా తిరుపతి తిరుమల దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర లో గురువు పెద్దులపల్లె శేఖర్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో మేము కోలాటం వేయడం మాకు చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోలాట బృందం కార్యనిర్వాహకులు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు..

# ఏఎంసీ మాజీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బూర్లపల్లి కృష్ణారెడ్డిని శనివారం తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పరామర్శించారు. అనారోగ్యంతో బెంగళూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణారెడ్డిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణారెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కోరారు. ఆయన వెంట తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, బి.కొత్తకోట టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, యూనిట్ ఇంఛార్జి బీరంగి గోపి, శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

# ప్రొద్దుటూరులో పీస్ కమిటీ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ఎస్పీ గౌతమ్ తవాంగ్ ఆదేశాల మేరకు వివిధ మత, కుల పెద్దలతో శనివారం ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కడప జిల్లా అడిషనల్ తుషార్ దూడి అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅందరూ కుల మత భేదాలు లేకుండా అందరం భారతీయులం అనే భావాన్ని వ్యక్తపరిచారు. అలాగే ప్రశాంత ప్రొద్దుటూరు గా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే యువత అనవసరంగా సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, మెసేజ్ లు, వీడియో, ఆడియో లు నమ్మి శాంతి కి విఘాతం కలిగించకూడదని తెలిపారు. ఏదేని రెచ్చగొట్టే న్యూస్ లాంటివి రూమర్లు స్ప్రెడ్ అయిన మొదట లోకల్ పోలీస్‌కి సమాచారం ఇచ్చి వెరిఫై చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు సబ్ డివజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# కమలాపురంలో సభ విజయవంతమైంది

– టిడిపి రాష్ట్ర నాయకులు సి.యం. సురేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాలోని కమలాపురంలో శుక్రవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రా.. కదలిరా సభ విజయవంతమైందని టీడీపీ రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక అన్న క్యాంటీన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రా కదలి రా సభకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని అన్నారు. ఈ సభ విజయవంతమైన నేపథ్యంలో, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా త్వరలో వైసీపీకి చెందిన ముఖ్య నేతలు టీడీపీలోచేరబోతున్నారని స్పష్టం చేశారు.రాష్ట్రంలోఎక్కడాలేనిఎన్నికల కోడ్ ప్రొద్దు టూరులో మాత్రమే ఉందని, అనధికార నగదు అని సాధారణ ప్రజల సొమ్ము సీజ్ చేయడం దారుణమని దుయ్యబట్టారు. చంద్రబాబు దగ్గర పని చేసిన వ్యక్తి ప్రస్తుత ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు అని, కానీ ఆయన గతాన్ని మరచి చంద్రబాబు ను విమర్శించడం రాచమల్లుకు తగదని సూచించారు. ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికలలో ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, మాజీ మండల ప్రెసిడెంట్ శెట్టిపల్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్సారైటీ కాలేజీ చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, 23,24 వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాష, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు

# పోలీసులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని అన్ని మతాల వారితో పోలీసులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వారు మాట్లాడుతూఈనెల 22వ తేదీ సోమ వారంఅయోధ్యలో రామమందిరం నందు విగ్రహ ప్రతిష్ట సందర్భముగా శనివారం పులివెందుల యు/జి పోలీసు స్టేషన్ నందు పులివెందుల డి ఎస్ పి పులివెందుల రూరల్ ఇన్ స్పెక్టర్ , పులివెందుల పోలీసు స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్స్ లు పులివెందుల మండలములోని అన్ని మతాల వారిని పిలిపించి పీస్ కమిటీ నిర్వహించి వారికి తగిన సలహాలు మరియు సూచనలుఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పులివెందుల పట్టణ పరిధిలోని అన్ని మతాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# అన్ని మతాలవారు సోదర భావంతో కలిగి మెలగాలి

గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవు – అర్బన్ సీఐ కరుణాకర్

**జమ్మలమడుగు, మేజర్ న్యూస్ :** హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్న తేడా లేకుండా అన్ని కులాల మతాల ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి సమాజంలో మెలగాలని ఇలాంటి గొడవలకు పాల్పడ రాదని జమ్మలమడుగు అర్బన్ సీఐ కరుణాకర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు, పలగాడి మసీదు, అంబాభవాని దేవాలయం,కన్యకాపరమేశ్వరిదేవాలయంతదితర మసీదులు, ఆలయాలు ప్రార్థన మందిరాల నిర్వాహకులు మరియు పట్టణంలోని మత పెద్దలను పిలిపించి శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు పాల్గొంటారనిఈ కార్యక్రమానికి ఇతర మతాలవారు ఎవరు ఎలాంటి ఆటంకాలు చేరాదనితెలిపారు అంతేకాకుండా మత విద్వేషాలకు గొడవలకు ఎవ్వరు ప్రేరేపించరాదని ప్రతి ఒక్కరూ తమ మతంతో పాటు ఇతర మతాల ఆచారాలను గౌరవించాలని సూచించారు అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై విద్యార్థులు మరియు పిల్లలు ద్విచక్ర వాహనాలు అతివేగంగా నడుపుతున్నారని అలాంటి వారి తల్లిదండ్రులకు పట్టణంలోని మత పెద్దలు మరియు ప్రార్థన మందిరాల పెద్దలు జాగ్రత్తలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మత పెద్దలకు సూచించారు ఈ కార్యక్రమంలో జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి, సయ్యద్ షా అహ్మద్ పాషా ఖాద్రి, గౌస్ పాషా ఖాద్రి, ఇతర ఆలయాల మత పెద్దలు, కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



అన్ని మతాల వారికి అవగాహన కల్పిస్తున్న అర్బన్ సీఐ కరుణాకర్

# బీసీలకు రక్షణ చట్టం

## తెలుగుదేశం పార్టీ భారీ విజయం కోసం కృషి చేయాలి - గర్జించిన బీసీలు



**నందలూరు (మేజర్ న్యూస్):** భవిష్యత్తు కు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయిం చుకుందని రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, టిడిపి బీసీ సెల్ పార్ల మెంటు అధ్యక్షులు పిల్లింగారి సురేంద్ర యాదవ్ లు లు పేర్కొన్నారు. శుక్రవారం నందలూరులో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య



ఆధ్వర్యంలో జయహెూ బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల, సురేంద్ర లు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ చేసిన మంచి పనులను పదిమందికి తెలియచేసి పార్టీ విజయానికి దోహదపడాలని కోరారు. మన ఓటు వేసేందుకు ఎవరి పెత్తందారి మనకు అవసరం లేదని, ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని కోరారు. బీసీలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెన్ను పోటు పొడిచారని, స్థానిక సంస్థల ఎన్నికల లో 25 ఏళ్లగా 34% ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతం కు తగ్గించి 10%కోతతో16,800రాజ్యాంగబద్ధ బీసీ పదవుల్ని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలాకుతలం చేసి బీసీలకు ఉపాధి అవకాశాలు, అభివృద్ధి లేకుండా చేయడంతో పాటు, దాడులు చేయించిన ఘనత ఈ సీఎం కే దక్కుతుందని ఆరోపించారు. ప్రజ లు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బ రాయుడు, టిడిపి నాయకులు పసుపు లేటి ప్రవీణ్, గొబ్బిళ్ళ సుబ్బ రాయుడు, నాగరాజు యాదవ్, అలగాని గాని రెడ్డప్ప, జనార్ధన గౌడ్, జ్ఞానమూర్తి, ముంబాయి దుర్గాప్రసాద్, శివప్రసాద్ నాయుడు, చామంచి పెంచలయ్య, కాంట్రాక్టర్ వెంకట సుబ్బయ్య, ముమ్మడిశెట్టి రమేష్, టి ఎన్ ఎస్ ఎఫ్ వేణు, షర్మిల, గౌస్ బేగ్, మా భాష, అమీర్ ఖాన్, కానకుర్తి వెంకటయ్య, మనీ, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకే ప్రొద్దుటూరులో క్లాక్ టవర్ నిర్మాణం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు ప్రజల అభిప్రాయం మేరకే పట్టణ నడిబొడ్డున 150 అడుగుల క్లాక్ టవర్ నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శివాలయం కూడలిలో క్లాక్ టవర్ నిర్మాణం కోసం నిర్వహిస్తున్న సాయిల్ పరీక్షలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా అమెరికాలోని అందమైన క్లాక్ టవర్ నమూనాతో 150 అడుగుల అందమైన అత్యాధునిక క్లాక్ టవర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. అందులో భాగమే పట్టణ నడిబొడ్డున జాతీయ జెండా ఆవిష్కరించడం కూడా ప్రజాభీష్టమేనన్నారు. ఫిబ్రవరి నుండి క్లాక్ టవర్ నిర్మాణ పనులు మొదలుపెట్టి సంవత్సర కాలంలో చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నాగరాజు వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు కౌన్సిలర్ కమల్ భాష వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కానగూడూరులో 50 కుటుంబాలు జనసేనలో చేరిక

**దువ్వూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని కానగుడూరు గ్రామంలో జనసేన నాయకులు పాశం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పాశం లక్ష్మీ నరసయ్య ను ఘనంగా సన్మానిం చారు.పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అండగా ఉంటానని లక్ష్మీ నరసయ్య హామీ ఇచ్చారు.



# హెచ్ఐవీ,టీబీ,పై అవగాహన...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలంలోని బడికాయలపల్లి పంచాయతీ వలసగుట్లపల్లి గ్రామంలో ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు కృషి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కృషి సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, టీబీ, ఇతర సుఖ వ్యాధులపై వైద్య శిబిరం నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం క్యాన్సర్ మరియు స్క్రీనింగ్ పైన అవగాహన కల్పించి, హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కృషి సంస్థ ఏఎన్ఎం చంద్ర నాగమ్మ, ఓఆర్ డబ్ల్యు భారతి , ఆశా కార్యకర్త శంకరమ్మ, పీఈలు ఉమాదేవి, మంజుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి పూజ చేసిన శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నంద్యాల రోడ్డులోని పాతసంత వద్ద 1 కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 13 కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ భవనాల కోసం భూమి పూజ చేసినమైదుకూరు శాసన సభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి,మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరూపాల్ రెడ్డి, మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్అన్నపూరెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి వ్యామోహంతోనే చంద్రబాబు అబద్ధపు హామీలు

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:**
పదవి వ్యామోహంతోనే చంద్రబాబు అబద్ధపు హామీలు ఇస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కమలాపురం లో శుక్రవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు మందు, డబ్బులు ఇచ్చి స్థానిక నాయకులు జనాన్ని తరలించారని దుయ్యబట్టారు. ప్రజలు చంద్రబాబు ను నమ్మే పరిస్తితి లేదని, ఆయన ప్రజల విశ్వాసం కోల్పోయారని తెలిపారు. టిడిపి అదినేత చంద్రబాబు సభలో మాట్లాడిన మాటలు సంతలో తాయత్తులు, సరుకులు అమ్మే పరిస్తితి లా ఉందని వ్యంగ్యంగా విమర్శించారు.నాగలి పట్టిన ఏ ఒక్క రైతు చంద్రబాబు కు ఓటు వెయ్యరని, కారణం చంద్రబాబు రైతున్నల ద్రోహి అని అన్నారు. పదవి వ్యామోహంతో చంద్రబాబు నోటికి వచ్చిన అపద్దపు హామీలను ఇస్తున్నాడని తెలిపారు. డ్వాక్రా రుణాలు హామీ చెప్పి మహిళలను ఇబ్బంది పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని, నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను చంద్రబాబు మోసం చేశాడని వివరించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తిరిగి వైసీపీ నే ఆశీర్వాదిస్తారని స్పష్టం చేశారు.

# పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్** : మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరు మున్సిపాలిటీకి చెందిన శీలం లాలయ్య 17వ వార్డు బండి తిరుమలేశు, చొక్కాం శివ 18వ వార్డు పాశం రమణ 9వ వార్డు, కామనూర వెంకట రమణ 19వ వార్డు ఈ నాయకులు అందరూ వైఎస్ఆర్సిపి నుండి తెలుగు దేశం పార్టీలోకి ప్రొద్దుటూరు లో పుట్టా సుధాకర్ యాదవ్ నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు దాసరి బాబు ,ధనపాల జగన్ పాల్గొనడం జరిగింది.



# సప్తగిరి గ్రామీణ బ్యాంకు సేవలు వినియోగించుకోండి

## - బ్యాంక్ జనరల్ మేనేజర్ ప్రభాహరన్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం తంబళ్లపల్లె- ములకల చెరువు రహదారిలో నూతన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ ప్రభాహరన్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.స్థానిక గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సేవలు విస్తృతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తంబళ్లపల్లెలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ స్థానిక కక్షిదారుల సహకారంతో అనుకున్న లక్ష్యాలను అధిగమించిందని ఈ సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లడానికి రైతులు, మహిళా సంఘాలు, వ్యాపారులు, ఉద్యోగులు, కక్షిదారులు సహకరించాలని కోరారు. రీజనల్ మేనేజర్ జి ఎం వి ప్రసాద్ మాట్లాడుతూ తంబళ్లపల్లె బ్రాంచ్ అనతి కాలంలోనే స్థానిక ప్రజలమన్ననలతోఆకట్టుకో వడానికి కార్యాలయ అధికారుల పనితీరును ప్రశంసలతో ముంచెత్తారు. నూతన బ్రాంచ్లో రైతులకు పంట రుణాలు, పాడియావులరుణాలు,మహిళా సం ఘాలకు రుణాలు, బంగారు, ఇంటి స్థలాలు,ఎడ్యుకేషన్లోన్లు మంజూరు కు సహకరిస్తామన్నారు. తంబళ్లపల్లి బ్రాంచ్మేనేజర్ఎంమోహన్మాట్లాడుతూ తంబ ళ్లపల్లి మండల ప్రజలు సప్తగిరి గ్రామీణ బ్యాంకు సేవలనుమరింతచేరువగాసద్వినియోగం చేసు కోవాలని మా పూర్తి సహకారం అందిస్తామన్నారు. తొలుత బ్రాంచ్ మేనేజర్ ఎం మోహన్ బ్రాంచ ఉన్నతాధికారులనుఘనంగాసత్కరించి స్వాగతిం చారు. కార్యక్రమం లో క్యాషియర్ చరిత, ఓంకార్, నాగేశ్వర, రైతులు, కక్షిదారులు పాల్గొన్నారు.



సప్తగిరి నూతన బ్రాంచ్ ప్రారంభిస్తున్న జనరల్ మేనేజర్ ప్రభాహారన్

# వైయస్సార్ ఆశయసాధన కోసమే వైయస్ షర్మిల

– మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలి

– పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్



**రాయచోటి,మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నదే దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చివరి కోరికఅని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, రాహుల్ గాంధీని ప్రధానినిచేయాలనిసంకల్పంతో వైయస్ షర్మిల నేడు ఏపీసీసీ అధ్యక్షురాలుగా విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ లో ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు కడప జిల్లా ఇడుపులపాయలోని వైయస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళులర్పించి ఆయన ఆశీర్వాదం తీసుకోవడానికి కడప ఎయిర్పోర్ట్ కు వస్తున్న వైఎస్ షర్మిలమ్మను స్వాగతం పలడానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శనివారం పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడప డిసిసి కార్యాలయంలో తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల రాహుల్ గాంధీని ప్రధాని కుర్చీలో కూర్చోబెట్టేవరకు నిద్రపోకుండా, పార్టీ శ్రేణులను, కార్యకర్తలను నిద్రపోకుండా అకుంఠిత దీక్షతో షర్మిలమ్మ పని చేస్తారనడంలో ఇటువంటి సందేహం లేదన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, సెక్రెటరీ యహియా భాష,కిసాన్ జిల్లా అధ్యక్షుడు చిన్న కృష్ణ, కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు నసీంభై, పార్లమెంటరీ నాయకుడు సింగం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి, సైదా, మదనపల్లి ఎక్స్ కౌన్సిలర్ ఎస్ జెడ్ నాసిర్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఈశ్వర్, జిల్లా సెక్రెటరీ మంగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో జరిగే చంద్రబాబు రా..కదలిరా..

## కార్యక్రమం 27కు వాయిదా



**పీలేరు మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరులో ఈ నెల24న జరిగే "రా.. కదలిరా.." చంద్రబాబు చేపట్టినబహిరంగసభకొన్ని అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా చంద్రబాబు బిజీ షెడ్యూల్ ఉండడంతో ఈ నెల 27వ తేదీ ఉదయం 10: గంటలకు జరగనున్నట్లు తెలిపారు.

# కుల గణన సర్వే కార్యక్రమం

మున్సిపల్ కో ఆప్షన్, కౌన్సిలర్

**పులివెందుల మేజర్న్యూస్ :** వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పల్లెలోలో మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,15వ వార్డు కౌన్సిలర్ పురుషోత్తం మరియు డేనియల్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల వారీగా జన గణన చేసి ఖచ్చితమైన కుల జనాభా ను నిర్ణయించి కులాల వారిగా ప్రభుత్వం నుంచి వారికి రావలసిన సంక్షేమ పథకాలు కానీ,రిజర్వేషన్ లు కానీ నిర్దేశించిన మేరకు ప్రజలకు అందివ్వాలి అని రాష్ట్రప్రభుత్వం కుల గణన చేపట్టిందని ,అందులో భాగంగా ప్రతి వాలంటీర్ గడప గడప కు వెళ్లి విధిగా ఖచ్చితమైన వివరాలు సేకరిస్తున్నారు. అని దీని వల్ల అణగారిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ నాగలింగం ,వాలంటీర్లు పాల్గొన్నారు



# జనసేన రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సంక్రాంతి పండగ సందర్భంగా మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారిదినేష్ ఆధ్వర్యంలో సుండుపల్లి వీరబల్లి మండలాలలో జరిగిన క్రికెట్ పోటీలు ఘనంగా ముగిసాయి దాదాపు 25 జట్లు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీలలో ఫైనల్ లో రాయవరం చిన్నగొల్లపల్లి తలపడగా రాయవరం ఫైనల్ లో ఘన విజయం సాధించి జనసేన పార్టీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ చేతులమీదుగా విజేతగా నిలిచిన రాయవరం టీంకు 30 వేల రూపాయలు మరియు జనసేన పార్టీ టోర్నమెంట్ కప్పును అందజేశారు, అలాగే రన్నరఫ్గా నిలిచిన చిన్నగొల్లపల్లిటింకు 15వేలరూపాయలు బహు మతిని అందజేశారు ఫైనల్ మ్యాచ్ టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా రాణించిన ఆటగాడు షేక్ ఆఫ్రూజ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మాన్ అఫ్ ది సీరియస్గా ఎన్నిక చేసి ట్రోఫీ బహు మతిని అందజేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలోటోర్నమెంట్ అద్భుతంగా నిర్వహించిన ఆర్గనైజర్స్ ఆర్ హరి, .అర్జున్, వెం కటరమణ,. రవీంద్ర,వెంకటేష్నిఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి యువత పాత్ర చాలా ముఖ్యమని దేశానికి యువత వారి ప్రతిభ చాలా అవసరమని ప్రతిభ ఉన్న యువతను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండడమే జనసేన పార్టీ ఉద్దేశమని అందుకే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ క్రికెట్ పోటీలో నిర్వహించడం జరిగిందని ఈ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చాలా బాగా రాణించారని వారందరికీ నా అభినందనలు ఒక క్రీడా రంగంలోనే కాకుండా అనేక రంగాలలో రాణిస్తున్న ముఖ్యంగా రాజంపేటనియోజకవర్గంలో యువతను గుర్తించి అన్ని విధాల సహాయ సహకారాలు ప్రోత్సాహం అందిస్తామని అన్నారు ప్రభుత్వంలోఉన్నపెద్దలే కాకుండా సామాజికవేత్తలు కార్పొరేట్ సంస్థల పెద్దలు ప్రతి ఒక్కరు కూడా యువతను సామాజిక సేవ కార్యక్రమాల వైపు ప్రోత్సహించాలని ఇటువంటి క్రీడా నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని ఆవిధంగా జనసేన పార్టీ యువ తకు కొండంత అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. సుండుపల్లి వీరబల్లి,మండల నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున, జిగిలి ఓబులేసు, సుధారాణి, రూప, గణపతి ,విజయ భాస్కర్, శ్రీరాములయ్య, వెంకయ్య, రమణ, బోడిగోలా రమణ, అలీ కుమార్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సొసైటీలకు ఎన్నికలు పారదర్శంగా నిర్వహించాలి

– ఆర్డీఓకు జిల్లా జేఏసీ కన్వీనర్ రమణ మడితం వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** 2024 ఫిబ్రవరి 3వ తేదీన మత్స్యకార సొసైటీలకు జరిగే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని మత్స్యకార జేఏసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా జేఏసీ కన్వీనర్ మడితం రమణ డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం మదనపల్లి ఆర్డీఓను కలసి మత్స్యకార సొసైటీలకు ఎన్నికలు పారదర్శంగా జరపాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 49 సొసైటీలు ఉన్నాయి.ఈ సొసైటీలకు చైర్మన్ ఎన్నిక జరుగుతుందని,ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక జరుగుతుందన్నారు.ఎన్నిక చేతులెత్తే పద్ధతుల్లో ఉంటుందని,ఈసారి అలా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్,ఫిషరీస్ ఎన్నికల అధికారికి వినతి పత్రం సమర్పించామన్నారు.రెండుపర్యాయాలుగా ఒకే అతను చైర్మనుగా ఉన్నాడని,ఇప్పుడు తిరిగి అతనే చైర్మన్ కావాలని ఆఫీసర్లను ప్రలోభపెట్టి అతనే ఎన్నిక కావాలని ఆలోచనలో ఉన్నాడని గుర్తు చేశారు.పుంగనూరు నుంచి వెంకటేశ్వర సొసైటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి చైర్మనుగా పోటీ చేస్తున్నారన్నారు.ఇతనికి అన్ని సొసైటీ ప్రెసిడెంట్లు మద్దతు తెలిపి తన విజయానికి తోడ్పడాల న్నారు.కృష్ణమూర్తి సొసైటీ చైర్మన్ అయితే అన్ని సొసైటీలు బాగుపడతాయని,రావాల్సిన నిధులు మంజూరు చేయిస్తారని, కొత్త సభ్యులు చేర్చుకో వడం సొసైటీల పరిరక్షణ ఇవన్నీ కూడా పారదర్శంగా జరుగుతాయని పేర్కొన్నారు.ఇంతకుముందున్నచైర్మన్10సంవత్స రాలలో ఏ అభివృద్ధి చేయలేదని ఒక కొత్త సభ్యుని కూడా సొసైటీలలో చేర్పించలేదని వివరించారు. ఆయన ఆప్కాబ్ చైర్మన్ కావాలని ఈ పర్యాయం కూడానేనేచైర్మన్అనిఅందరికీచెప్పుకుంటూ అందరి ప్రలోభపెడుతు న్నారని, ఎవరు ఎలాంటి ప్రలోభాలకులొంగ కుండా నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగాలనిఈసారిపుంగనూరుప్రెసిడెంట్కృష్ణ మూర్తిని గెలిపించు కోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జేఏసీ కన్వీనరుగాఆయన మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు.

# మిట్స్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎఎఎ రేటింగ్ గుర్తింపు

– హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం సమీపంలో గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు జాతీయ స్థాయిలో టాప్ 10 కళాశాలగా ప్రతిష్టాత్మకమైన ఎఎఎ రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎన్.పి.టి.ఈ.ఎల్ వారు ఆన్లైనులో జులై – డిసెంబర్ 2023 సెషనులో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు మొత్తం 6338 సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 5538 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో ఎన్.పి.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక, కళాశాలకు ఎఎఎ రేటింగ్ తోపాటు టాప్ 10లో మిట్స్ కళాశాలకు గుర్తింపు లభించింద న్నారు. చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నా లజీ మద్రాస్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ పృధ్విరాజన్ ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు.కళాశాలకు ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారుఅందించినఈగుర్తింపుకుకృషిచేసిన విద్యార్థులుఅధ్యాపకులుచేసినకృషికికళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి విద్యార్థులుఅధ్యాపకులుచేసినకృషికిగాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు.

# అరటి కోత మెరుగైన విధానాలు" అంశం మీద శిక్షణా కార్యక్రమం




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర ,సాంకేతిక కళాశాల" వారు "అరటి కోత అనంతర మెరుగైన విధానాలు" అంశం మీద శిక్షణా కార్యక్రమం ఇప్పట్ల గ్రామం, లింగాల మండలంలో 20 జనవరి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ అధ్యక్షత వహించిప్రారంభఉపన్యాసంచేసారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి. సుశీల, అసోసియేట్ డీన్, ఉద్యాన కళాశాల, పులివెందుల విచ్చేసారు. డాక్టర్ పి. సుశీల మాట్లాడుతూ సరైన యాజ మాన్యాల పద్ధతులు పాటించడం ద్వారా అరటి పంట యెక్క విలువ పెరుగు తుం దని, వివిధ సరైన యాజ మాన్యాల పద్ధతులు,కోత అనంతర విధానాలు గురించి సవివరంగా చెప్పారు, ఇప్పట్ల రైతులు సూర్య నారాయణ రెడ్డి, మదుసూదన రెడ్డి ఇతర రైతులు అడిగిన వివిధ సమస్యలకు పరిష్కారాలు తెలిపారు. శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ రాజేష్ గ్రేడింగ్, ప్యాకింగ్ అంశాల మీద ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. సుశీల, డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ , గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులుశ్రీవెంకటరామిరెడ్డి చేతులమీదగా శిక్షణా కార్యక్రమ కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్రాజేష్,అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జయమ్మ, శ్రీమతి నజ్మా, డాక్టర్ నివేదిత, డాక్టర్ప్రవీణ్,డాక్టర్రాజశేఖర్,కె.సుబ్బారెడ్డి గ్రామ రైతులు,కళాశాలవిద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మామిడిలో పూ మొగ్గ దశలో తేనె మంచు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలనీ ఉద్యాన శాఖ అధికారిని నాగమణి పేర్కొన్నారు.శనివారం మండలంలోని మద్దిరేవుల, కస్తూరిరాజుగారిపల్లె గ్రామాలలో ఉద్యాన శాఖ అధికారిని టి.నాగమని అధ్వర్యంలో మామిడి పూత మరియు పిందె సమయంలో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యలపై రైతులకి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పూత త్వరగా ఒకే సారి రావడానికి ఆడ పూల శాతం పెరగడానికి 13-0-45 (మల్టీ ) 10 గ్రా. లీటర్ నీటికి మరియు మ్యాంగో స్పెషల్ 5 గ్రా. లీటర్ నీటికి లేదా ఫార్ములా-4ఏ 5 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.తెల్ల పూత దశలో ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదని తెలిపారు. మామిడి నల్ల పూత దశ అనగా పిందె బఠాణీ గింజ సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచుపురుగు, తామర పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, మరియు పిందె రాలడం నివారణ కు బుప్రోఫేజిన్ ం ఎసిఫెట్ 1 గ్రా. లీటర్ నీటికి ,సాఫ్ 2 గ్రా. లీటర్ నీటికి మరియు ప్లానోఫిక్స్ 0.25 మి లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడి పిందెలు గోలి కాయ నుండి నిమ్మ కాయ సైజు ఉన్నప్పుడు 10 సంవత్సారాలు పై బడిన చెట్లకు రెండవ సారి ఎరువులు అనగా యూరియా 1 కేజీ, పొటాష్ 750 గ్రా.చెట్లకు చొప్పున భూమిలో వేసి ఫిబ్రవరి,మార్చినెలల్లోనీటితడులని 15 రోజులకొక సారి ఇవ్వాలని సూచిం చారు.మామిడి గోలికాయ దశ నుండి నిమ్మ కాయ దశ వరకు ఆశించే తోడిమ కుళ్ళు తెగులు నివారణకు అమిస్టార్ 1 మిల్లి లీటర్ నీటికి లేదా నాటివో 1 గ్రా. లీటర్ నీటికిపిచికారిచేసుకోవాలనిరైతులకు సూచించారు. ఈకార్యక్రమానికిరైతు భరోసా కేంద్ర సహాయకులు లావణ్య, పరిమల రైతులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు మీద అవగాహన ర్యాలీ

## ఆహార విజ్ఞాన శాస్త్ర,సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల"కు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు "జాతీయ సేవ పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలంకు చెందిన ఇప్పట్ల గ్రామంలో 'ప్రత్యేక శిభిరాన్ని శనివారం నిర్వహిస్తున్నారు. వాటిలో భాగంగా నాల్గొవ రోజు గ్రామంలో చిరుధాన్యాలు మీద అవగాహన ర్యాలీ నిర్వహించి వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో రైతులు చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ మార్గదర్శకత్వంలో జరుగుతున్నదని కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన కళాశాల అసోసియేట్‌డీన్ పి. సుశీల,ఉత్సాహవంతులైన రైతులు, గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారులైన శ్రీమతి నజ్మా డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, కె. సుబ్బారెడ్డి మరియు నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# బీసీలలో చైతన్యం తీసుకురావడానికే జయహో బీసీ సదస్సులు

## - టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్ న్యూస్** : బీసీలలో చైతన్యం తీసుకురావడానికే రాష్ట్రవ్యాప్తంగా జయహో బీసీ సదస్సులు నిర్వహిస్తున్నట్లు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్‌పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో నందలూరు పట్టణం,ప్రవీణ్ బ్రిక్స్ ఫ్యాక్టరీ నందు జయహో బీసీ సదస్సును ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి పి.సురేంద్ర యాదవ్ తోపాటు బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు యాదవ్,తాటి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప,కురబ, రజిక,బెస్త సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీ నర్లు జనార్దన్ గౌడ్,జ్ఞానమూర్తి, బొంబాయి దుర్గాప్రసాద్, పాలఏకిరి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు,నందలూరు మండల పార్టీ అధ్యక్షుడు జంగంశెట్టి వెంకట సుబ్బయ్య,క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్,మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బ రాయుడు,రాష్ట్ర టీఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.బీసీల ఓట్లతో గద్దెనెక్కి వారిని విస్మరించిన వైకాపా ప్రభుత్వాన్ని త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాచంద్రబాబునాయుడుని సన్మానించిన జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ టిడిపి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుగారినిసన్మానించినజిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డిరాకదిలి రా తెలుగు దేశం పిలుస్తుంది కార్యక్రమం లో సభా వేదికలో పార్టీ అదినేత నారా చంద్రబాబు నాయుడుని సత్కరిచిన మైదు కూరు నియోజకవర్గం ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ,జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి నారా చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్ఛ మిచ్చి దుష్యాలుతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి

## భీమగుండంలో పది కుటుంబాల చేరిక - టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు శనివారం నియోజక వర్గంలోని పెద్దముడియం మండలం భీమగుండం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టిడిపిలో చేరాయి చేరిన వారుజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పెద్దమొడియం మండలం భీమగు ండం గ్రామానికి చెందిన 10 కుటుంబాలను పార్టీ కం డువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారుపుల్లారెడ్డి,పార్థసారధి రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రామకృష్ణ, శ్రీనివా సులు,వెంకటరమణ, రాజు తదితరులు పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా భూపేష్ సుబ్బారామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులు లాగా పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా ద్రోహం చేసి పరిపాలన చేస్తుందని ఆ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ గట్టిగా పని చేసి వైసీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

# ఏపీలో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయం

## - వైసీపీ మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్** : ఏపీలో మరోసారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైసీపీ మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం రాత్రి పట్టణంలో కోటవీధి నందుగల మస్తాన్ వలి దర్గాను ఆయన వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి సందర్శించారు.ఇందులో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూవై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిపాలనతోఅన్నివర్గాలప్రజలు సంతృప్తిక రంగా ఉన్నారన్నారు.కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారన్నారు.నవరత్నాలు అనే సంక్షేమపథకాలతోపేదలజీవితాల్లో వెలుగులు నింపారన్నారు.మరీ ముఖ్యంగా ముస్లింల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నాం`న్నారు. అనునిత్యం ప్రజాశ్రేయస్సుకై పరితపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, ముబీనా సలీం,ఇర్ఫాన్ ఖాన్,ఫిర్దోస్,సలార్ ఖాన్,ఇంతియాజ్,సంతోష్,వాసు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కారూపానంద్‌రెడ్డిని కలసిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ కోడూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కా రూపానంద్ రెడ్డి.ని మర్యాదపూర్వకంగా కలసిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి, సయ్యద్ ముకరం చాంద్. ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీ అభ్యర్థి గెలుపుకి కృషి చేయాలనీ ముస్లిం మైనార్టీ ఓట్లు పక్కకి పోకుండా అన్ని వర్గాల ప్రజల లను ఒకే తాటి మీదకి తీసుకురావాలని మాట లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కోడూరు నియోజవర్గ జనసేన నాయకులు ఉత్తరాది శివ కుమార్ మోదుగులు సభాపతి వీర మహిళ రాయలసీమ రీజినల్ కమిటీ సభ్యురాలు కుప్పల జ్యోతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ భద్రత వారోత్సవాల పోస్టర్లు విడుదల



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల డిఎస్పి కె.ఎస్. వినోద్ కుమార్. డీఎస్పీ,పులివెందులమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. వి. ప్రసాద్, పులి వెందుల రూరల్ సిఐ బాల మద్దిలేటి, ఆర్టీసీ అధికారుల చేతుల మీదుగా జాతీయ భద్రత వారోత్సవాల పోస్టర్లను శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రభుత్వ నియమనిబంధనలుపాటించినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చునని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అభిమానుల సందడితో అందలమెక్కిన షర్మిలమ్మ

– ఎయిర్ పోర్టులో గజమాలతో సత్కారం

– వైయస్సార్ ఘాటు వద్దకు తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు




**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల రెడ్డికి శనివారం సాయంత్రం కడప ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు అభిమానులు సందడి చేశారు. ఎయిర్ పోర్టు వెలపల క్రేన్ సహాయంతో అభిమానులు గజమాలతో సత్కారం చేశారు భారీగా వచ్చిన అభిమాను లకు షర్మిలారెడ్డి అభివాదంచేశారు. ఆది వారం విజయవాడలో ఏపీసిసి అధ్యక్షులుగా వైయస్ షర్మిల రెడ్డి బాధ్యతలు తీసుకోను న్నారు అందులో భాగంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో కడపకు బయలుదేరి వచ్చారు ఆమె వెంట కెవిపి రామచంద్రరావు మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఉన్నారు. ఏపీ సిసి చీఫ్ గా బాధ్యతలు చేప డుతున్న సందర్భంగా కడప ఎయిర్ పోర్టు నుండి షర్మిల రెడ్డి ఇడుపుల పాయికి బయలుదేరి వెళ్లారు. వైయస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తారు ఏఐసిసి మీడియా చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి, కడప మాజీ మంత్రి అహ్మదుల్ల ఇతర ముఖ్య నేతలు షర్మిల రెడ్డి వెంట ఉన్నారు ఇదివరకే వైఎస్ షర్మిల రెడ్డి ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు సోనియా గాంధీ ఆశీస్సులు కూడా అందుకున్నారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాలకు ఆశయాలకు అనుగుణంగా తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హై కమాండ్ కూడా ఏపీ సి సి చీఫ్ గా షర్మిలారెడ్డిని నియమిస్తున్నట్లు పెద్ద బాధ్యతలను ఆమెకు అప్పజెప్పారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఘనంగా గొబ్బెమ్మ నిమజ్జనం

**నందలూరు (మేజర్ న్యూస్) :** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం నుండి శనివారం ఉదయం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు గొబ్బెమ్మను చెయ్యేరు నది వద్దకు తీసుకువెళ్లి అక్కడ గొబ్బెమ్మకు పూజలు నిర్వహించి చెయ్యేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు గెలివి జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు చలపాటి మాధవి, సభ్యులు మాకం జయశ్రీ, చలపాటి వాసవి, యంబలూరు రాధిక,యంబలూరు కళ్యాణి, మేడ లక్ష్మి, గెలివి యశోద, అమృత, తదితరులు పాల్గొన్నారు.



# పీస్ కమిటీతో సమావేశం నిర్వహించిన సిఐ,ఎస్ఐ




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆద్వర్యంలో ఈనెల22 వ తేదిన అయోధ్య నందురామమందిరంలో రాముని విగ్రహా ప్రతిష్ట సందర్బ ముగా పోరుమామిళ్ల మండల పరిధి లోని అన్ని మతాల పెద్దలతో పీస్ కమి టీతో సమా వేశం ఏర్పరి చారు. ఎలాంటి ఆవాంఛనియ సంఘ టనలు జరగకుండా, ఏమైనా కార్యక్ర మాలుజర పదలచినఎడల ప్రశాంతంగా జరుపు కోవ లసిం దిగా తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

# సుగవాసి బాలసుబ్రమణ్యం, ప్రసాద్ బాబు సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక



**రాయచోటి మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణం గాలివీడు మార్గంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం గాలివీడు శెట్టివారిపల్లెకు చెందిన చెన్నూరు రమణయ్య,చెన్నూరు రామంజులు, చెన్నూరుశివరాం,చెన్నూరు రెడ్డప్ప,కోలా రమణ,కోలా సాయి, కుటుంబాల యువకులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బి కే రియాజ్,ఆనంద్ బాబు గార్ల అధ్వర్యంలో కడప(ఉమ్మడి) జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్,టీడీపీ సీనియర్ నాయకులు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబుచేతులమీదుగాకండువావేసితెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో శేఖర్ రెడ్డి, రామాంజులు నాయుడు పాల్గొన్నారు.




సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సచివాలయాల ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన సింగరాయపల్లి చెందిన ఓ సూరి శౌరయ్య కుటుంబ సభ్యులనుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచవాలయ ఉద్యోగుల సంఘంఅధ్యక్షుడుకాకర్లవెంకట్రామి రెడ్డి పరామర్శించడంతో పాటు, ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండిరావలసినబెనిఫిట్స్ గురించి సహకరిస్తాన న్నారు. వీరి వెంట ఉపాధ్యా యులు పిల్లి రమణారెడ్డి, కారు. జె.ప్రవీణ్,సి.భాస్కర్ తదితరులు ఉన్నారు.



# మహిళలపై లైంగిక వేధింపులు తగదు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మహిళలపై లైంగిక వేధింపులు తగదని జూనియర్ కోర్టు సివిల్ జడ్జి భార్గవి అన్నారు శనివారం స్థానిక కోర్టు నందు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే మహిళ ఉద్యోగులకు పి ఓ ఎస్ హెచ్ 2013 చట్టంపై అవగాహన కల్పించారు ఈసందర్భంగాజడ్జిమాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను సగసర ఉద్యోగులుగాగుర్తించిఅమానుషంగా మాట్లాడిన లైంగిక వేధింపులు ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు



మహిళలపై అత్యాచారాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి భార్గవి

# రహదారి భద్రతా కరపత్రాలు ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీవో కార్యాలయంలో శనివారం రహదారి భద్రతా నియమాలపై కరపత్రాలు, బ్యానర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ నారాయణ నాయక్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ యుగంధర్, రూరల్ సిఐ రమణారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ నరసింహులు, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గండి క్షేత్రంలో జక్కికి కల్చరల్ ప్రోగ్రాం

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయ పేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో శనివారంకదిరి కళాకారుల సంఘం అధ్యక్షుడు ఖలీల్ బాషా ఆధ్వర్యంలో జక్కికి కల్చరల్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయ బడినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా సత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండలానికి చెందిన 50 మంది గ్రామీణ మహిళలు పాల్గొన్నారు. మరుగున పడిపోయిన ఈ ప్రాచీన కళను ప్రదర్శించిన తీరు భక్తులను ఆకట్టుకున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ కార్యకర్తల సమావేశం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు పిఆర్సి కమిటీ పై కాలయాపన లేకుండా ప్రభుత్వం వెంటనే మధ్యం తర భృతిని ప్రకటించాలని, పిఎఫ్, ఏపీజిఎల్ఐసి, ఈ ఎల్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని కోరారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చెయ్యాలని, అంగన్వాడీ ల, మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్,ఉపాధ్యాయుల సమస్య లను పరిస్కారం చెయ్యాలని కోరారు.ఈ సమావేశం లో ఉపాధ్యాయులు రామభూపాలరెడ్డి,సుబ్బయ్య,అన్వర్‌భాష,బాలజోజి, రమణారెడ్డి,గోపాలరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి,. రామమోహనరెడ్డి జయరామిరెడ్డి,పాల్గొన్నారు.

# అంగన్వాడీలు గాంధీ విగ్రహంకు వినతి




ఐసిడిఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా వస్తున్న అంగన్వాడి వర్కర్లు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** గత 40 రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం ఉదయం పాత బస్టాండ్ లోని గాంధీ విగ్రహం కు వినతి పత్రం అందజేశారు అనంతరంజమ్మలమడుగు ఐసిడిఎస్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంగన్వాడీల సమ్మె 40 రోజులకు చేరినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు ఈ సందర్భంగా ఈయన నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి కులాయమ్ములు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు 40 రోజులుగా చేస్తున్న దీక్షను ఏమాత్రం పట్టించుకోకుండా పోవడం చాలా దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి, సిఐటియుపట్టణకార్యదర్శిదాసరివిజయ్,సిపిఎంపట్టణ కార్యదర్శి ఏసుదాసు, కులాయమ్మ, నరసమ్మ, సిపిఐ ప్రసాద్, అంగన్వాడీలో పాల్గొన్నారు

# ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణపై గుప్పుమంటున్న విమర్శలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడంలో మండలాధికారులపై విమర్శలు గుప్పుమంటు న్నాయి. కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని క్రీడాకారుల ఆరోపిస్తున్నారు. శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్లో క్రీడాకారులు ఎంపీడీవో పై అనాసక్తి వ్యక్తం చేశారు. క్రీడల నిర్వహణ గురించి గెలుపొందిన వారి గురించి పాత్రికేయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం ఇక్కడ చర్చినియాంశం. నిర్వహణకు మండల స్థాయిలో 25 వేలు, గ్రామ స్థాయిలో 10 వెలు రూపాయలను మాత్రమే ఇచ్చారని, విజేతలకు బహుమతుల ప్రధానం గురించి ఎలాంటి సమాచారంమాకు లేదని ఎంపీడీవో శివరామిరెడ్డి వివరణ ఇచ్చారు. కాగా సచివాలయాల అందిన 10000 ఏమైందని పలువురు చర్చించుకుంటు న్నారు. కొందరు కార్యదర్శులు మాకు అందనెలేద నడం అధికారులు సిబ్బందికి మధ్య సమన్వయంలేదని ఆరోపిస్తున్నారు.



మండల స్థాయిలో క్రీడల నిర్వహించేటప్పుడు వారికి ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని కనీసం త్రాగునీటిసదుపాయం కూడా సరిగా లేదని గెలిచిన వారికి ప్రత్యేక మెమొంటోళ్లు కూడా ఇవ్వలేదని చివరికి ఫోటో సెషన్ కూడా ఏర్పాటు చేయలేదని కేవలంప్రజాఆర్భాటం తప్ప ఈ క్రీడల నిర్వ హణపై ఫలితంశూన్యమనిస్థానికమండలప్రజలు తీవ్రస్థాయి లోప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు ప్రభుత్వం నుంచివచ్చిననిధులుతక్కువస్థాయిలో ఉండడమా లేకఅధికారులహాజమాయిషిలేకపోవడంఏది ఏమై నప్పటికీ ప్రచార ఆర్భాటం తప్ప ఆడుదాం ఆంధ్ర క్రీడనిర్వహణపైతీవ్రస్థాయిలోవిమర్శలు వస్తున్నాయి

# సుదీర్ఘ నిరీక్షణకు ఫిర్దోస్ ఖాన్‌ను వరించిన కేంద్రస్థాయి పదవి

### – ప్రధానమంత్రి 15 పాయింట్ల మైనార్టీ కమిటీ సభ్యుడుగా నియామకం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మైనార్టీల సంక్షేమం,అభ్యున్నతి కోసం ఏర్పాటైన ప్రధానమంత్రి 15 పాయింట్ల జిల్లా కమిటీ సభ్యుడుగా అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన ఎన్.ఫిర్దోస్ ఖాన్ నిమతులయ్యారు. జిల్లా కలెక్టర్ చైర్మనుగా వ్యవహరించే ఈ కమిటీ మూడు నెలలకు ఒకసారి సమావేశమై ముస్లిం,క్రిస్టియన్ మైనా ర్టీల సంక్షేమం అభివృద్ధిపై పలు అం శాలు చర్చిస్తారు.ఈ సందర్భంగా ఫిర్దోస్ ఖాన్ మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తొలిసారి ఈ పదవి వరించడం ఆనందంగా ఉందన్నారు.తనకు ఈ పదవి దక్క డానికి సహకరించిన రాజంపేట ఎంపీ,లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుకుం టున్నాన న్నారు.మైనారిటీలకు విద్య, స్కిల్ డెవలప్మెంట్,మైనార్టీలు ఉన్న గ్రామాల్లో మైనారిటీలకు కావలసిన వసతులు సమకూర్చడానికి తనవంతు కృషి చేస్తానని,ముస్లింల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిర్విరామ కృషి చేస్తాననిస్పష్టం చేశారు.తన రాజకీయ ఎదుగుదలకు సహకార మందిస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డిలకి ఫిర్దోస్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.మదనపల్లి నియోజక ˇవర్గంలో స్వర్గీయ ఎన్.బాబు కుటుంబానికి ఎంతో ఆదరణ గుర్తింపు ఉంది. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో వీరికి ఎనలేని అనుబంధం ఉంది.ఇదివరలో ఫిర్దోస్ ఖాన్,ఎన్.మస్తాన్ ఖాన్ మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మనుగా పనిచేశారు.కేంద్ర పదవికి నియమి తులైనఫిర్దోస్‌ఖాన్‌కుపలువురు వైఎస్ ఆర్సిపి నాయకులు,పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 22 సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయి అరెస్ట్




**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** 2002వ సంవత్సరము మన్నూరు పోలీస్ స్టేషన్లో ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడమైనది, ఆ కేసులోని ముద్దాయి అయినా తలపనేని సుధాకర్ నాయుడు, వయసు 55 సంవత్సరం, తండ్రి సుబ్బయ్య నాయుడు, నడింపల్లి, రోళ్ళమడుగుగ్రామానికి చెందిన వ్యక్తిని కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిని, రాజంపేట డిఎస్పి రాజంపేట రూరల్ సిఐ ఆదేశాల మేరకు మన్నూరు పోలీసులు శనివారం సుధాకర్ నాయుడును అరెస్ట్ చేసి నందలూరు కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా 14 రోజులు రిమాండ్ విధించడం అయినది

# వాల్మీకుల శ్రేయస్సు,అభ్యున్నతికి అలుపెరుగని కృషి

### – వాల్మీకి ధర్మసమాజ్ దక్షిణ భారతదేశ ప్రధాన కార్యదర్శి కొత్తవుడుం శంకర

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వాల్మీకుల శ్రేయస్సు,అభ్యున్నతికి అలుపెరుగని కు కృషి చేస్తానని వాల్మీకి ధర్మసమాజ్ దక్షిణ భారతదేశ ప్రధాన కార్యదర్శి కొత్తవుడుం శంకర పేర్కొన్నారు. ఇటీవలవాల్మీకిధర్మసమాజ్ (రావు దాస్)సౌత్ఇండియాజనరల్ సెక్ర టరీగా కొత్తవుడుం శంకర నియమి తులయ్యారు. ఈ సందర్భంగా శని వారం ఆయన మాట్లాడుతూ కేంద్రం లో,రాష్ట్రంలో ప్రభుత్వాలు మారు తున్నా వాల్మీకుల స్థితుగతులు మారలే దన్నారు.మరీ ముఖ్యంగా వాల్మీకు లను ఎస్టీ జాబితాలో చేర్చే బిల్లుకు పార్లమెంటులో ఆమోదం తెలపాల న్నారు.ఏపీలో వాల్మీకులను కొన్ని జిల్లాల్లో బీసీలుగా,మరికొన్ని జిల్లాల లో ఎస్టీలు పరిగణిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని రాష్ట్రం లోని వాల్మీకులు అందరినీ ఎస్టీలుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ,రాష్ట్ర స్థాయి నాయ కులతో కలిసి వాల్మీకుల హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. అంతే కాకుండా వాల్మీ కులంతా కలిసి కట్టుగా ముందుకు సాగినప్పుడే రాజకీ యంగా,ఇతర రంగాలలో అభివృద్ధి సాధించవచ్చునన్నారు.తనకు ఈ అవకాశంకల్పించినవాల్మీకిధర్మ సమా జ్ జాతీయ అధ్యక్షులు దిల్ బాంగ్ టంగ్ ఇందుకు సహకరించిన దక్షిణ భారతదేశఅధ్యక్షులుగంపల గంగ రాజు,జాతీయప్రధానకార్యదర్శి మక్కి నేని వేణుగోపాల్,రాష్ట్ర అధ్య క్షులు మేకల విజయ్ మోహన్,రాష్ట్ర ప్రధాన



కార్యదర్శిపూలకుంట్ల హరి బాబు ఇతర నాయకులకు పేరుపేరునా కృ తజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

# భాజపా కిసాన్ మోర్చా జోన్-2 ఇంచార్జిగా ఓసూరి కిరణ్ కుమార్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోన్-2 ఇంచార్జిగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన ఓసూరి కిరణ్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి నియామక ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా శనివారంఓసూరికిరణ్‌కుమార్ మాట్లా డుతూ తన మీద నమ్మకంతో నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి,జాతీయ కార్యదర్శి సత్య కుమార్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర నాథ్ రెడ్డి మరియు నంద్యాల పార్లమెంటు ఇంచార్జిపోతుగుంటరమేష్‌నాయుడు,స్థానిక బీజేపీ నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ ఇరిగేషన్,పంటల బీమా,ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకుండా చేస్తున్న అన్యాయం పట్ల రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులపై పోరాటా లనిఉధృతంచేసికిసాన్ మోర్చాను మరింత సంస్థాగతంగా బలపరుస్తామని ఆయనస్పష్టంచేశారు.ఈ నేపథ్యంలో ఓసూరి కిరణ్ కుమారుకి పట్టణంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీ సమ్మెకు సిఐటియు సంఘీభావం




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు పట్టణంలో టోల్ గేట్ వద్ద భారీ సంఖ్యలో చుట్టూ ప్రాంతాలనుంచి వచ్చిన అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు అందించాలని, ముఖ్యమంత్రి హామీ అమలు చేయాలని అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా శనివారం సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే కోడూరులో గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రాష్ట్రవ్యాప్తంగా 40 రోజుల నుంచిఅంగన్వాడీలసమ్మె,నాలుగురోజులనుండినిరసన నిరాహార దీక్షలు జరిగాయి.మా సమస్యలు ప్రభుత్వానికి పెట్టలేదని అంగన్వాడీలు వాపోతున్నారు.

## మదనపల్లిలో మహిళ మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు



**మదనపల్లి క్రైం మేజర్న్యూస్ :** మహిళ మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటన మదనపల్లిలో తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లిలోని అంకిశెట్టిపల్లి రోడ్డు పక్కన శనివారం దుర్వాసన రావడంతో స్థానికులు వెళ్లి మహిళ మృతదేహాన్ని గుర్తించారు. ఎవరో మూట గట్టి మృతదేహాన్ని తీసు కొచ్చి సమాధుల సమీపంలో పడేసి వెళ్లారని తెలుసుకుని పోలీసులకు సమాచారం అందిం చారు. వెంటనే తాలూకా సి ఐ ఎన్ శేఖర్ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అర తీగ ఘటన జరిగిన ప్రదేశం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని వన్ టౌన్ కు సమాచారం ఇచ్చి వెనుతిరిగారు. ఎవరైనా చనిపోయిన మహిళను పాతిపెట్టితే కుక్కలు వెలికి తీసాయ అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామలల్ల ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక సంచిక పంపిణీ చేసిన ప్రొద్దుటూరు బిజెపి నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** 22వ తేదీ అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రతిష్ట సందర్భంగా జాగృతి పత్రిక వారు రామలల్ల ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక సంచిక అయోధ్య సంబంధించి పూర్తి చరిత్ర పుస్తకం రూపంలో విడుదల చేసిన సంచిక పుస్తకాలను శుక్రవారం ప్రొద్దుటూరులోని ప్రముఖ వ్యాపారస్తులకు ప్రముఖ డాక్టర్లకు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం కోసం వందల సంవత్సరాలుగా జరిగినటువంటి హిందువుల పోరాట విశేషాలు ఈ పుస్తకంలో సవివరంగా ఉన్నాయని, అందరూ చదవాల్సిన పుస్తకం కాబట్టి పొద్దుటూరులోని ప్రముఖ డాక్టర్లకు వ్యాపారస్తులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు పట్టణ ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు పట్టణ కార్యదర్శి ముత్యాల శ్రీశ్రీ నరసింహ ప్రకాష్ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా టిడిపిలో చేరిక

### టిడిపి కండువా కప్పుకున్న మునిసిపాలిటీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. బియన్ శ్రీనివాసులు వారి అనుచరులు





**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు మునిసిపాలిటీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. బియన్ శ్రీనివాసులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరిక మైదుకూరు మునిసిపాలిటీ నంద్యాల రోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బియన్ శ్రీనివాసులు, సుబ్బారాయుడు, శ్రీనివాసులు, రాముడు, పుల్లయ్య,మాధవ తదితర వారి అనుచర వర్గం సుమారు 250 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ లో మోదుకూరు టిడిపి ఇన్ చార్జ్ మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని,పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడమైనది. కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, జనసేన ఇన్ ఛార్జ్ పందిటీ మల్హోత్రా,కందనూరు గోపి,కటారి క్రిష్ణ,పాల మాబు, దనపాల రవి,కృష్ణమూర్తి,గుండంరాజు సుబ్బయ్య,సుధాకర్ రెడ్డి,రామచంద్ర నాయుడు, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని యుపి యువకునికి తీవ్రగాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ట్రాక్టర్ ఢీకొని ఓ యుపి యువకుడు తీవ్రంగా గాయ పడిన ఘటన శుక్రవారం రాత్రి బి. కొత్తకోటలోజరిగింది. ఘటనకు సంబంధించి ఏఎస్ఐ బొజ్జానాయక్ కథనం మేరకు.. ఉత్తరప్రదేశ్ కు చెందిన విజయ్ (26) కొత్తకోట సమీపంలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో బండలకు పాలిష్ పనిచేస్తాడు. ఈ క్రమంలో రాత్రి విధులు ముగించుకుని బైకులో ఇంటికి వెళుతుండగా, మార్గమధ్యంలో నిబ్బి కొత్తకోట పాత బస్టాండ్ మలుపు వద్ద ట్రాక్టర్ బైకును ఢీకొన్న ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని చికిత్స కోసం 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు

## ప్రొద్దుటూరులో అనధికార నగదు స్వాధీనం ఆపాలి

### – ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరులో అనధికార నగదు స్వాధీనం దాడులను ఆపాలని ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పోలీసులు ఎన్నికల కోడ్ లేకున్నా వ్యాపారస్తుల వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన జనం వద్ద రసీదులు లేకుండా ధనం వుందని సీజ్ చేయడం వెనుక ఎమ్మెల్యే ఉన్నారని వివరించారు. ఆయనే పట్టిస్తారు, ఆయనే సాను భూతి తెలిపేందుకు వెళ్లి ధర్నా చేస్తారని విమర్శించారు. ఎమ్మెల్యే వేయించుకున్న సీఐ ఇబ్రహీంఎమ్మెల్యే దగ్గరకు రోజూ వెళతారని తెలిపారు. 30 మద్యం బాటిళ్లు పట్టుకుంటే ఎక్సయిజ్ స్టేషన్ కు వెళ్ళిన ఎమ్మెల్యే కూతురు పెళ్లి బంగారు కోసం వెళితే పట్టుకున్న వ్యక్తి పక్షాన మాట్లాడటానికి పోలీసు స్టేషన్ కు వెళ్ళరా అన్నారు. ఎమ్మెల్యే లక్షల లక్షల డబ్బు దాన ధర్మాలు చేసే అయన వాహనాన్ని పోలీసులు ఎందుకు చెక్ చేయరని, డబ్బు కట్టలు కట్టలుగా పెట్టీ పంచెప్పుడు ఆ డబ్బు ఎక్కడిది అని పోలీసులు అడగరో తెలిపాలన్నారు. సామాన్యుల డబ్బు పట్టుకుంటారే కానీ ఎమ్మెల్యే డబ్బు పట్టుకోరా అని ప్రశ్నించారు. ఎస్పి దగ్గరకు వెళ్లి ఈ అనధికార దాడులు ఆపాలని పిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే వస్తారా తెలిపాలన్నారు. వ్యాపారస్తుల పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వైఎస్ జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, నాయకులు బాబుల్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో అమితానందం

### చల్లా రాజగోపాల్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** అన్నదానంతో తనకు అమితానందం కలుగుతుందని రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు, చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్ లోని పాత బస్టాండ్ వద్ద శనివారం సందర్భంగా ఎంతో రుచికరమైన గీరైస్, దాల్చా, తీయని సేమియా పాయసం, పెరుగన్నం, టమోటా చట్నీ, దాదాపు 800 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శక్తికొలది ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పేదలఆకలి తీర్చే అవకాశం తనకు అందించిన ఆ భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా కొనసాగే ఈ అన్నదాన కార్యక్రమం యాదా విధిగా కొనసాగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తమ పనులపై వచ్చే సామాన్య ప్రజలకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం అయా ప్రాంతాల్లో మునుపటి లాగానే కొనసాగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో మాతృభాషలో విద్యాబోధనను కొనసాగించాలి

**ప్రొద్దుటూరు మేజర్న్యూస్:** రాష్ట్రంలో మాతృభాషలో విద్యాబోధనను కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. జాతీయ విద్యా విధానం – 2020 ప్రకారం మాతృ భాషలకు సముచిత ప్రాధాన్యాన్ని కల్పించిందని, దీన్ని అనుసరించి రాష్ట్రంలో మాతృభాషలో విద్యాబోధనను కొనసాగించాలని కోరారు. కేంద్రం వెల్లడించిన తాజా మార్గదర్శకాల ఆధారంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యా, వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఆయా మాతృభాషలలో అందుబాటులో ఉంచాలని పేర్కొనడం సంతోషకరమన్నారు .రాష్ట్రంలో నిర్బంధంగా డిగ్రీ స్థాయిలో అమలవుతున్న ఆంగ్ల మాధ్యమ బోధన విధానాన్ని రద్దుచేసి, మాతృభాషలో విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. జాతీయ భాషలుగా ఎనిమిదో షెడ్యూల్లో పొందుపరిచిన 22 భాషల్లో పాఠ్యపుస్తకాలను గ్రంథాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన కోరారు. సంపూర్ణ విద్యా వికాసం మాతృభాషలోనే సాధ్యపడుతుందని ఈ విషయాన్ని ప్రభుత్వాలకు తెలియకపోవడం బాధాకరమని ఆయన అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో భారతీయ భాషలకు సముచిత ప్రాధాన్యాన్ని కల్పించగా, పాలకులు దాన్ని వక్రీకరిస్తూ మాట్లాడటం సరికాదని ఆయన హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.